క్లుప్తంగా

న్యాయ సేవలపై అవగాహన ర్యాలీ

అమలాపురం టౌన్: జాతీయ న్యాయ సేవల దినోత్సవాన్ని గురువారం స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం డి.గౌరీశంకర్ అధ్యక్షత వహించారు. విద్యార్థులకు న్యాయవాదులు వీకేబీఎస్ భాస్కరశాస్త్రి, ఎం.అచ్యుత్ న్యాయ సేవలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో కలిసి పాఠశాల డ్రాయింగ్ టీచర్ పమ్మి నాగేశ్వరరావు, న్యాయవాదులు అవగాహన ర్యాలీ నిర్వహించారు.

ఘనంగా నేషనల్ లీగల్ సర్వీస్ డే

ముమ్మిడివరం: న్యాయ వ్యవస్థపై అవగాహన కల్పించడానికి ఏటా నవంబరు 9న న్యాయ సేవల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ రహతుల్లా పేర్కొన్నారు. జాతీయ న్యాయసేవల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం కోర్టు ఆవరణలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. అనంతరం ముమ్మిడివరంలో ర్యాలీ నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కేఎల్వీ ప్రసాదరావు, ఏజీపీ టి.శాంతిసుధ, న్యాయవాదులు డి.ఆంజనేయులు, రెడ్డి సత్యనారాయణ మూర్తి, ఎం.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన ఉపాధ్యాయ నేతలు



మంత్రితో ఉపాధ్యాయ సంఘ నాయకులు

అమలాపురం రూరల్: కాకినాడ జిల్లా వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా నాయకులు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్‌ను కలిసి తమ సమస్యలను వివరించారు. అమలాపురంలో గురువారం మంత్రి కార్యాలయంలో కలిసిన వారు వివిధ ఉపాధ్యాయుల సమస్యలపై మంత్రికి వివరించారు. వాటి పరిష్కారానికి కృషిచేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. సంఘ జిల్లా నాయకులు సక్కా వెంకటేశ్వరరావు, పి.శరత్‌చంద్ర, నల్లా విజయసుధాకర్ ఉన్నారు.

మత్స్యకారుడి మృతి



లక్ష్మణరావు (ఫైల్)

తాళ్లరేవు: పటవల పంచాయతీ రామన్నపాలెం గ్రామానికి చెందిన మత్స్యకారుడు అరదాడి లక్ష్మణరావు(56) వేటకు వెళ్లి చనిపోయినట్టు కోరంగి పోలీసులు తెలిపారు. ఈ నెల 8న లక్ష్మణరావు వేటకు వెళ్లాడు. గురువారం రామన్నపాలెం వద్ద ఆత్రేయ గోదావరిలో అతని మృతదేహం లభ్యమైంది. మృతుడికి భార్య కాటవేణి, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఏఎస్సై సత్యనారాయణ దర్యాప్తు చేస్తున్నారు.

బాధితుడికి ఆర్థిక సాయం

అల్లవరం: బెండమూర్లంక గ్రామంలో కరెంటు పనులు చేస్తుండగా, ప్రమాదవశాత్తు స్తంభం నుంచి పడి తీవ్రంగా గాయపడిన ఓడలరేవు గ్రామానికి చెందిన నాగాబత్తుల శ్రీనివాసరావుకు, ఇదే గ్రామానికి చెందిన సిద్ధార్థ యూత్ ఆధ్వర్యంలో రూ.53,860 ఆర్థికసాయాన్ని గురువారం అందజేశారు. కార్యక్రమంలో సిద్ధార్థ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కలశ పూజ

ముమ్మిడివరం: ముమ్మిడివరం మార్కెట్ సెంటర్‌లో అయ్యప్ప స్వామి కలశ పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గురుస్వామి చిన్నారావుస్వామి ఆధ్వర్యంలో 18కలశలతో అయ్యప్ప స్వామి పూజ నిర్వహించారు. స్వాములకు అన్నసమారాధన చేశారు. పెన్మత్స జగ్గప్పరాజు గురుస్వామి, సీతారాముడు గురుస్వామి ఆశీస్సులతో వేదపండితుడు రామేశ్వరపు బాబీ శర్మ కలశ పూజను నిర్వహించారు. అనంతరం రాజేష్ గురుస్వామి భజన పడి జరిగింది.

శ్రీకృష్ణ దేవరాయ వర్ధంతి

యానాం: భారతదేశాన్ని పాలించిన గొప్ప చక్రవర్తులలో ఒకరిగా, సాహిత్యంలో ఆంధ్రభోజుడిగా కీర్తించబడిన శ్రీకృష్ణదేవరాయల వర్ధంతి గురువారం సమాచారశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథి ఆర్ఏఓ మునిస్వామి మాట్లాడారు. ఫెర్రీ రోడ్డులోని దేవరాయల విగ్రహానికి నివాళులర్పించారు.

ఫిజిక్స్ టాలెంట్ టెస్ట్‌లో షారూన్ ప్రతిభ



షారూన్‌ను అభినందిస్తున్న కళాశాల నిర్వాహకులు, అధ్యాపకులు

అమలాపురం టౌన్: నేమాని సంస్థ నిర్వహించిన ఫిజిక్స్ టాలెంట్ టెస్ట్‌లో స్థానిక వేంకటేశ్వరా డిగ్రీ కళాశాల విద్యార్థిని నున్న షారూన్ అగ్ర స్థానంలో నిలిచింది. అమలాపురం నాథ్ విద్యా నికేతన్‌లో ఇటీవల ఈ టాలెంట్ టెస్ట్ జరిగింది. ఎమ్మెస్సీ న్యూక్లియర్ ఫిజిక్స్ చేసి సైంటిస్ట్ కావడమే తన లక్ష్యమని షారూన్ చెప్పింది. గురువారం పీజీ కళాశాలలో జరిగిన అభినందన సభలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ కేవీఆర్ఎస్ నరసింహరావు, చైర్‌పర్సన్ మల్లిపూడి విజయలక్ష్మి, వైస్ చైర్మన్ కరాటం ప్రవీణ్, కళాశాల ప్రిన్సిపాల్ కేఎస్ వీఎన్ మనోహర్, అధ్యాపకులు ఆమెను అభినందించారు.

చేసిందే చెబుతూ.. ప్రజల ముందుకు...

- జగన్ ప్రభుత్వంపై నమ్మకం ఉందంటున్న ప్రజలు
- 'జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమంలో మంత్రి విశ్వరూప్



అమలాపురం సభలో మాట్లాడుతున్న మంత్రి విశ్వరూప్

అమలాపురం టౌన్: గత నాలుగున్నరేళ్లలో ఏ పథకాలు అమలు చేశాం, ఎంత సంక్షేమాన్ని అందించాం, ఇచ్చిన హామీలన్నీ దాదాపు అమలు చేశాం, ఇంకా చేయడానికి సిద్ధంగా ఉన్నాం.. ఇలాంటివన్నీ చెబుతూ ప్రజల వద్దకు వెళ్లే ప్రభుత్వం తమదేనని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. అందుకే ప్రజలు 'మా నమ్మకం నువ్వే జగనన్న' అంటున్నారని ఆయన పేర్కొన్నారు. అమలాపురం మెట్లకాలనీలోని వార్డు సచివాలయం-1 వద్ద గురువారం సాయంత్రం జరిగిన 'ఆంధ్ర ప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమానికి మంత్రి విశ్వరూప్ ముఖ్యఅతిథిగా హాజరై, వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. సచివాలయం వద్ద ప్రభుత్వ పథకాలు, సంక్షేమం, ప్రజలకు చేకూర్చిన లబ్ధి సమాచారాన్ని పెద్ద బోర్డుపై డిస్‌ప్లే చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి విశ్వరూప్ మాట్లాడారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చిన హామీలెన్ని, అందులో ఎన్ని నెరవేర్చారు, అదే జగన్ 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఈ రోజుకు ఎన్ని అమలయ్యాయో పోల్చి చూడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ తేడాను గమనిస్తే చాలని, ఎవరేమి చేశారో, ఏ ముఖ్యమంత్రి ప్రజలకు ఎన్ని పథకాలు, ఎంత సంక్షేమాన్ని అందించారో అవగతమవుతుందని వివరించారు. ఈ వార్డు సచివాలయ పరిధిలో ఏ కుటుంబానికి ఎంత లబ్ధి చేకూరిందో అవగాహన కల్పించారు. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు సంసాని బులినాని, పార్టీ రాష్ట్ర కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు, మున్సిపల్ వైస్ చైర్మన్లు తిక్కిరెడ్డి వెంకటేష్, రుద్రరాజు నానిరాజు, మున్సిపల్ కౌన్సిలర్లు యన్నాబత్తుల పద్మ, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ ఖాదర్, పార్టీ నాయకులు సుంకర సుధ, ఈతకోట శ్రావణ్ సభలో ప్రసంగించారు.



తాడికోనలో పార్టీ జెండాను ఆవిష్కరించిన పార్టీ మండల అధ్యక్షుడు బాపూజీ



బలుసుతిప్ప సచివాలయంలో పోస్టర్‌ను ఆవిష్కరించిన జెడ్పీటీసీ

బలుసుతిప్పలో 'వై ఏపీ నీడ్స్ జగన్'

కాట్రేనికోన: 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం బలుసుతిప్ప గ్రామ సచివాలయంలో సర్పంచ్ మల్లాడి ఏడుకొండలు అధ్యక్షతన గురువారం జరిగింది. ముందుగా పార్టీ పతాకాన్ని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నల్లా నరసింహమూర్తి ఆవిష్కరించారు. జెడ్పీటీసీ నేల కిషోర్ మాట్లాడుతూ బలహీన వర్గాల వారికి కార్పొరేట్ విద్య, వైద్యాన్ని ఉన్నత ప్రమాణాలతో అందిస్తున్న సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అవసరం రాష్ట్రానికి ఎంతైనా ఉందన్నారు. దేశంలో జీడీఎస్‌పీ రేటింగ్‌లో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలబెట్టినందుకు, వ్యవసాయంలో 8.2 శాతం వృద్ధి సాధించినందుకు, వివిధ రంగాల్లో అభివృద్ధి సాధించినందుకు ఆయన అవసరం రాష్ట్రానికి ఉందన్నారు. అనంతరం నాయకులతో కలసి జెడ్పీటీసీ కిషోర్ పల్లెనిద్ర చేశారు. కార్యక్రమంలో నాయకులు మల్లాడి ఆదినారాయణ, ఇసుకపట్ల శ్రీనుబాబు, సంగాని చిన్ని, బొంతు అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నే మళ్లీ సీఎం కావాలి

అల్లవరం: సంక్షేమ ప్రదాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలని ప్రజలందరూ ముక్తకంఠంతో కోరుకుంటున్నారని ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు అన్నారు. సర్పంచ్ సాధనాల వెంకట సూర్యనాగమణి అధ్యక్షతన తాడికోన సచివాలయం వద్ద గురువారం.. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. ఎంపీపీ మాట్లాడుతూ 33 సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారుల ఖాతాల్లోకి నేరుగా లబ్ధిని జమ చేశారన్నారు. సంక్షేమానికి రూ.9.21 కోట్లు, అభివృద్ధికి రూ.1.35 కోట్ల నిధులు తాడికోన గ్రామానికి ఖర్చు చేశారని వివరించారు. జెడ్పీటీసీ గౌతమి మాట్లాడుతూ వలంటీర్లు, కన్వీనర్లు, ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు పొందిన లబ్ధిని వివరించాలన్నారు. సచివాలయం వద్ద సంక్షేమ పథకాల బోర్డుని ఎంపీపీతో కలసి ఆవిష్కరించారు. అనంతరం పార్టీ మండల అధ్యక్షుడు కొనుకు బాపూజీ వైఎస్సార్ సీపీ పతాకావిష్కరణ చేశారు. వైస్ ఎంపీపీ ముత్యాల రామకృష్ణ, గృహ సారథుల మండల కన్వీనర్ తిక్క ప్రసాద్, సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు సాధనాల వెంకటరావు, రాష్ట్ర నాయకులు ఉండ్రు వెంకటేశ్వరరావు, గ్రామ కమిటీ అధ్యక్షులు శిరంగు వీరబాబు, ఉండ్రు బాబ్జి, ఎంపీడీఓ కృష్ణమోహన్, తహసీల్దార్ సాంబశివ ప్రసాద్, కార్యదర్శి రాజా, వలంటీర్లు పాల్గొన్నారు.

రాష్ట్ర భవిష్యత్తు కోసం..

తాళ్లరేవు: రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఎంపీపీ రాయుడు సునీత, ముమ్మిడివరం ఏఎంసీ చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ అన్నారు. గురువారం ఇంజరం పంచాయతీ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమం సర్పంచ్ ముద్దన వెంకట శివరామప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథులు ఎంపీపీ సునీత, శివన్నారాయణ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేనట్టుగా సీఎం జగన్‌మోహన్ రెడ్డి నేతృత్వంలో అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని చెప్పారు. ఇంజరం పంచాయతీలో గత నాలుగేళ్లలో వివిధ పథకాల ద్వారా రూ.21 కోట్లను అందించినట్టు తెలిపారు. ఎంపీడీఓ ఎం.అనుపమ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కాదా గోవింద కుమార్, మండల సచివాలయాల కన్వీనర్ దున్నా శ్రీకాంత్, వైస్ ఎంపీపీలు ధూళిపూడి నాగేంద్రప్రసాద్, కోపనాతి నాగరాజు, గ్రామ కమిటీ కన్వీనర్ పెయ్యల కొండబాబులు ప్రసంగించారు. సింగరాయ చెరువుగట్టు వద్ద పార్టీ జెండాను నేతలు ఆవిష్కరించారు. ఉప సర్పంచ్ కోరుకొండ అప్పారావు, నాయకులు కోరుకొండ చంటి, దవులూరి శ్రీరామ్మూర్తి, అనిశెట్టి శ్రీనివాసరెడ్డి, ఆకుల వెంకటేశ్వర్లు, బొంతు మోహన్, చిన్నరాజా, ఇన్‌చార్జి ఈఓపీఆర్డీ నున్న శంకరనారాయణ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ముమ్మిడివరం: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎంపీపీ కోలా గంగాభవాని అన్నారు. ముమ్మిడివరం మండలం చినకొత్తలంక గ్రామ సచివాలయంలో గురువారం ప్రభుత్వ పథకాల బోర్డును ఆవిష్కరించారు. సర్పంచ్ పొత్తూరి ఉమారాణి అధ్యక్షత వహించారు. సచివాలయ పరిధిలోని చిన కొత్తలంక, మర్లపాలెంకు చెందిన 5,666 మందికి రూ. 16,24,16,683 లబ్ధి పొందినట్టు ఎంపీపీ తెలిపారు. జెడ్పీటీసీ కుడిపూడి శంకరరావు, పెన్మత్స చిట్టిరాజు, జగతా పద్మనాభం పాల్గొన్నారు.

హామీలు జగనన్నతోనే సాధ్యం

ఉప్పలగుప్తం: ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చటం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోనే సాధ్యమైందని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బద్రి బాబ్జి అన్నారు. ఉప్పలగుప్తం సచివాలయం-2 పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఆయన అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ తనయుడు శ్రీకాంత్ పాల్గొన్నారు. టీడీపీ ప్రభుత్వం 14 లక్షల మందికి పింఛన్లు ఇస్తే.. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం 64 లక్షల మందికి అందిస్తున్నారని వివరించారు. ఉప్పలగుప్తం-2 సచివాలయ పరిధిలో రూ.20,72,52,831 లబ్ధి డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా ప్రజలకు చేరినట్టు పేర్కొన్నారు. జెడ్పీటీసీ గెడ్డం సంపదరావు, ఎంపీడీఓ కె.వెంకటేశ్వర ప్రసాద్, సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ చీకట్ల కిషోర్, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అడబాల మాధవ, జేసీఎస్ కన్వీనర్ కోటుం లోవరాజు, జగనన్న సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షుడు పెయ్యల రమణ, మండల బీసీ సెల్ అధ్యక్షుడు యనమదల పల్లంరాజు, యువజన విభాగం అధ్యక్షుడు ఓగూరి విజయ్‌కుమార్, పార్టీ నాయకులు చిక్కం బాలసుబ్రహ్మణ్యం, మొసలి శ్రీనివాసరావు, తోలేటి రామ్‌కుమార్, నడింపల్లి సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

పేదవాడికి మంచి చేసే సీఎం

జి.వేమవరం 'వై ఏపీ నీడ్స్ జగన్'లో ఎమ్మెల్యే పొన్నాడ



సచివాలయం వద్ద పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్

ఐ.పోలవరం: పేదవాడికి మంచి చేయాలనే ఆలోచన ఉన్న ముఖ్యమంత్రిని మళ్లీ ఎన్నుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని టీటీడీ బోర్డు సభ్యుడు, ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్ అన్నారు. ఐ.పోలవరం మండలం జి.వేమవరం సచివాలయం-2లో గురువారం సర్పంచ్ నల్లా సుదర్శన్ అధ్యక్షతన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథి ఎమ్మెల్యే సతీష్‌కుమార్ తొలుత సచివాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలోని సచివాలయ-2 పరిధిలో వివిధ పథకాల్లో సుమారు రూ.19 కోట్ల లబ్ధిని ప్రజలకు చేకూర్చినట్టు వివరించారు. పేదవారు చదువుకుని.. డాక్టర్లు, ఇంజనీర్లయితే ఆ ఇంటి కష్టాలు తీరుతాయని పేర్కొన్నారు. పేదలకు సొంతింటిని కూడా కట్టిస్తున్నామని చెప్పారు. ఆరోగ్య సురక్ష పేరుతో పేదలకు ఖరీదైన వైద్యం అందించే బృహత్తర కార్యక్రమం చేపట్టింది సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని చెప్పారు. నవరత్నాల పేరుతో పేదలకు ఎంతో మేలు చేకూర్చారని, అందుకే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలని అందరూ కోరుకుంటున్నారన్నారు. అనంతరం పార్టీ నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ముదునూరి సతీష్‌రాజు, ఎంపీపీ మోర్త రాణి మిరియం జ్యోతి, పార్టీ మండల కన్వీనర్ పిన్నంరాజు వెంకటపతిరాజు, జిల్లా రెడ్‌క్రాస్ అధ్యక్షుడు డిల్లీ నారాయణ, మెండా వెంకన్నబాబు, మోర్త చిన్నా, మోకా రవి తదితరులు పాల్గొన్నారు.

తీర ప్రాంతాలకు రక్షిత మంచినీరు

ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్



నడవపల్లి సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పొన్నాడ

కాట్రేనికోన: సముద్ర ప్రాంతాలలో జీవిస్తున్న ప్రజలకు వివిధ ప్రాజెక్టుల ద్వారా రక్షిత మంచి నీటిని అందిస్తున్నామని టీటీడీ పాలకవర్గ సభ్యుడు, ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ అన్నారు. పల్లంకుర్రు సర్పంచ్ నాతి అలివేణి, వైఎస్సార్ సీపీ నాయకుడు బొమ్మిడి శ్రీను ఆధ్వర్యంలో పోర, నడవపల్లి గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి అందరూ అండగా నిలవాలన్నారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. ముందుగా ఓఎన్‌జీసీ సీఎస్ఆర్ నిధులు రూ.50 లక్షలతో నిర్మించిన 1.50 లక్షల లీటర్ల మంచి నీటి ట్యాంకును, ఇంటింటికీ కుళాయిలను ప్రారంభించారు. చమురు సంస్థల పనులతో మత్స్యసంపద అంతరించిపోవడంతో మత్స్యకారులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. ఓఎన్‌జీసీ పైపు పనులతో నష్టపోయిన లబ్ధిదారులకు మూడు విడతలుగా పరిహారం చెల్లించామని చెప్పారు. నాలుగో విడత సొమ్ము ఆరు నెలలకు రూ.69 వేలు ఈ నెల 21న తాళ్లరేవు బహిరంగ సభలో లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు జమ చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ నేలకిషోర్, ఏడిది చక్రపాణిరావు, నడింపల్లి సూరిబాబు, నల్లా నరసింహమూర్తి, పాలెపు ధర్మారావు, ఏడిది సుబ్బు, కాశి హనుమంతరావు, సంసాని నాగేశ్వరరావు, దాసరి కాసుబాబు, ఓలేటి భగవాన్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన మంత్రి



అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న మంత్రి విశ్వరూప్

అమలాపురం రూరల్: పేరూరులో రజకపేట అంగన్‌వాడీ కేంద్రాన్ని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ గురువారం తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వం అందించే పౌష్టికాహార పంపిణీపై కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. తల్లీబిడ్డ సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలంటే పోషక విలువలతో కూడిన ఆహారాన్ని క్రమంతప్పకుండా అందించాలని మంత్రి సూచించారు. సపూర్ణ పోషకాహారాన్ని ఐసీడీఎస్ ద్వారా ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులు, బాలింతలు, గర్భిణులు, ప్రభుత్వం పంపిణీ చేసే హోమ్ రేషన్ కిట్ల వివరాలపై ఆరా తీశారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కేంద్రానికి తాగు నీరందించాలని కార్యకర్తలు మంత్రిని కోరారు. మంత్రి వెంట సర్పంచ్ దాసరి అరుణ, ఎంపీటీసీ చొల్లంగి సుబ్బిరాం, కరికల కర్జ భక్తుల కార్పొరేషన్ డైరెక్టర్ కరేళ్ల రమేష్‌బాబు ఉన్నారు.

జగనన్న పాలనతోనే సంక్షేమాభివృద్ధి

మంత్రి విశ్వరూప్ తనయుడు శ్రీకాంత్



సంక్షేమ పథకాలను లబ్ధిదారునికి వివరిస్తున్న శ్రీకాంత్

ఉప్పలగుప్తం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలోనే సంక్షేమాభివృద్ధి జరుగుతోందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ తనయుడు శ్రీకాంత్ అన్నారు. ఉప్పలగుప్తం గ్రామంలోని సచివాలయం-1 పరిధిలో ఎంపీడీవో కె.వెంకటేశ్వర ప్రసాద్ ఆధ్వర్యంలో అధికారులతో కలసి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల స్థితిగతులను శ్రీకాంత్ తెలుసుకున్నారు. పాఠశాలలను ఆధునీకరించి, పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను సీఎం జగన్ అందిస్తున్నారన్నారు. విద్యా దీవెన, విద్యాకానుక, వసతి దీవెన, విదేశీ విద్య పథకాలను అందిస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ కడిమి చిన్నవరాజు, పార్టీ మండల అధ్యక్షుడు బద్రి బాబ్జి, ఉప సర్పంచ్ మోకా శ్రీను, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ చీకట్ల కిషోర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు అడబాల మాధవ, జేసీఎస్ కన్వీనర్ కోటుం లోవరాజు, జగనన్న సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షుడు పెయ్యల రమణ, నాయకులు చిక్కం బాలసుబ్రహ్మణ్యం, యనమదల పల్లంరాజు, మొసలి శ్రీనువాసరావు, చీకట్ల రెడ్డినాయుడు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

అల్లవరం: దీపావళి పండగ నేపథ్యంలో గ్రామాల్లో బాణసంచా వ్యాపారులు దుకాణాలను నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేయాలని తహసీల్దార్ సాంబశివప్రసాద్ అన్నారు. తన కార్యాలయంలో గురువారం వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. పాఠశాల ఆవరణలు, జనావాసాల సమీపంలో దుకాణాలు ఏర్పాటు చేయరాదని ఆదేశించారు. ఎంపీడీఓ కృష్ణమోహన్ పాల్గొన్నారు.

శెట్టిబలిజలకు గుర్తింపు తెచ్చిన మహనీయుడు

- మంత్రులు విశ్వరూప్. వేణుగోపాలకృష్ణ
- కుడుపూడి సూర్యనారాయణ విగ్రహావిష్కరణ



కుడుపూడి సూర్యనారాయణ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రులు విశ్వరూప్, వేణుగోపాలకృష్ణ

అమలాపురం టౌన్: మున్సిపల్ చైర్మన్‌గా, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా దివంగత కుడుపూడి సూర్యనారాయణ శెట్టిబలిజ సామాజిక వర్గ గుర్తింపునకు ఎంతో కృషి చేశారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, రాష్ట్ర బీసీ సంక్షేమ, సమాచార, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ కొనియాడారు. అమలాపురంలోని సుబ్బారాయుడి చెరువు సెంటరులో నిర్మించిన దివంగత కుడుపూడి సూర్యనారాయణ నిలువెత్తు విగ్రహాన్ని మంత్రులు గురువారం సాయంత్రం ఆవిష్కరించారు. ఎమ్మెల్సీ, ఉభయ తెలుగు రాష్ట్రాల శెట్టిబలిజ మహానాడు కన్వీనర్, దివంగత సూర్యనారాయణ మనవడు కుడుపూడి సూర్యనారాయణరావు ఆధ్వర్యంలో ఆ మహనీయుడి విగ్రహాన్ని నెలకొల్పడంతో శెట్టిబలిజ సంఘీయులంతా ఆనందిస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావును అభినందించారు. ఆంగ్లేయుల కాలంలోనే సూర్యనారాయణ వల్ల శెట్టిబలిజలకు ఓ గుర్తింపు వచ్చిందని వివరించారు. 1954లో మున్సిపల్ చైర్మన్‌గా, 1956లో ఎమ్మెల్సీగా, 1962లో స్వతంత్ర ఎమ్మెల్యేగా ఎన్నికైన సూర్యనారాయణ చట్టసభల్లో శెట్టిబలిజల అభ్యున్నతికి తన వాణిని వినిపించారని చెప్పారు. అప్పట్లో ఓసీల్లో ఉన్న శెట్టిబలిజలను బీసీల్లో చేర్పిన ఘనత ఆయనదేనని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ సూర్యనారాయణరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్న బీసీ కులగణనతో ఆ సామాజిక వర్గాల విద్యార్థులకు, యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆకాంక్షించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్యనాగేంద్రమణి, అమలాపురం ఎంపీపీ కుడుపూడి భాగ్యలక్ష్మి, వైఎస్సార్ సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మట్టపర్తి నాగేంద్ర, పార్టీ రాష్ట్రకార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు, శెట్టిబలిజ సంఘాల నాయకులు కుడుపూడి త్రినాథ్, దొమ్మేటి రాము, చిట్టూరి పెదబాబు, గొవ్వాల రాజేష్, యనమదల కరుణాకర్ పాల్గొన్నారు.

పోటాపోటీగా జోనల్ గేమ్స్

యానాం: విద్యాశాఖ ఆధ్వర్యంలో జోనల్‌గేమ్స్ పోటాపోటీగా జరుగుతున్నాయి. గురువారం రాజీవ్‌గాంధీ ప్రభుత్వ హైస్కూల్‌లో జరిగిన క్యారమ్స్ అండర్-14లో బాలికల్లో రాజీవ్‌గాంధీ ప్రభుత్వ హైస్కూల్ ప్రథమ, యానాం పబ్లిక్ స్కూల్ ద్వితీయ స్థానాలు సాధించాయి. అండర్-17లో యానాం పబ్లిక్ స్కూల్ ప్రథమ, సాయి జూనియర్ కాలేజీ ద్వితీయ స్థానాలు పొందాయి. జీఎంసీ బాలయోగి స్టేడియంలో అండర్-17 బాల్‌బ్యాడ్మింటన్‌లో బాలురులో రీజెన్సీ కాలేజీ ప్రథమ, మహాత్మా గాంధీ స్కూల్ ద్వితీయ స్థానాలు సాధించాయి.

చిల్డ్రన్స్ ఫెస్ట్ ప్రారంభం

తాళ్లరేవు: గాడిమొగ జెడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో గురువారం చిల్డ్రన్స్ ఫెస్ట్-2023 ఘనంగా ప్రారంభమైంది. రిలయన్స్ ఇండస్ట్రీస్ సౌజన్యంతో వాలీబాల్, కబడ్డీ, ఖోఖో తదితర ఆటల పోటీలు నిర్వహించారు. సర్పంచ్ కామాడి గోవలక్ష్మి, ఉప సర్పంచ్ కొక్కిలిగడ్డ లోకేష్, రిలయన్స్ ప్రతినిధి సుబ్రహ్మణ్యం, నాయకులు కామాడి మాతరాజు, వనమాడి నూకరాజు పాల్గొన్నారు.

నీటి నిర్వహణపై సదస్సు

యానాం: తాగునీటి నిర్వహణ ప్రాధాన్యాన్ని తెలుపుతూ గురువారం జల దివాళీ కార్యక్రమం స్థానిక నల్లచెరువు రక్షిత మంచినీటి పథకం ఆవరణలో జరిగింది. మున్సిపాలిటీ, పీడబ్ల్యూడీ శాఖ సంయుక్తంగా మహిళలకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఆర్ఏఓ మునిస్వామి, మున్సిపల్ కమిషనర్ అరుణ్‌ప్రకాశం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

టిడ్కో రుణాలు సకాలంలో చెల్లించాలి

అమలాపురం టౌన్: బోడసకుర్రులో నిర్మించిన టిడ్కో ఇళ్ల సముదాయంలో లబ్ధిదారులు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ కె.శ్యామ్‌బాబు కోరారు. టిడ్కో ఇళ్ల సముదాయం వద్ద లబ్ధిదారులతో అమలాపురం మున్సిపాలిటీ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) సంయుక్త ఆధ్వర్యంలో గురువారం జరిగిన సభలో ఆయన పాల్గొన్నారు. సభకు హాజరైన వివిధ బ్యాంకుల అధికారులు.. రుణాల చెల్లింపులపై అవగాహన కల్పించారు. టిడ్కో అధికారిణి లలితకుమారి టిడ్కో ప్లాట్ల లబ్ధిదారులు, వారి రుణాలు తదితర అంశాలను వివరించారు. మెప్మా సిటీ మిషన్ మేనేజర్ వి.రామలక్ష్మి, డీపీఎం యూ శ్రీనివాస్, మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్లు అప్పారి దేవకి, కృష్ణవేణి, రాజేశ్వరి, పట్టణ మహిళా సమాఖ్య రీసోర్స్ పర్సన్ పాము శ్యామలతో పాటు 30 వార్డుల ఆర్పీలు పాల్గొన్నారు.

ఘనంగా వీరేశ్వరస్వామి శాంతి కల్యాణం



వీరేశ్వరస్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న ధూళిపూడి చక్రం దంపతులు

ఐ.పోలవరం: దేవాదాయ శాఖ చేపట్టిన హిందూ ధర్మ ప్రచార కార్యక్రమాల్లో భాగంగా గురువారం మురమళ్ల భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి వారి శాంతి కల్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. పశువుల్లంక గ్రామంలోని మాణిక్యాంబ కల్యాణ మండపంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అర్చకులు యనమండ్ర సుబ్బారావు, ఉండి దత్తు శర్మ, పురోహితులు నాగాభట్ల రామకృష్ణమూర్తి కల్యాణ వేడుకలను కన్నులపండువగా జరిపించారు. ఆలయ చైర్మన్ పెన్మత్స వాసురాజు, ఈఓ మాచిరాజు లక్ష్మీనారాయణ ఏర్పాట్లు పర్యవేక్షించారు. గ్రామానికి చెందిన ధూళిపూడి చక్రం దంపతులు స్వామివారికి, అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

సెలవుల నోటిఫికేషన్ జారీ

యానాం: వచ్చే ఏడాది సెలవుల నోటిఫికేషన్‌ను గురువారం పుదుచ్చేరి ప్రభుత్వం ప్రకటించింది. మొత్తం 16 సెలవులు ఉన్నట్టు పేర్కొంది. జనవరి 1 న్యూఇయర్, 15 పొంగల్, 16 తిరువల్లువ డే, 26 రిపబ్లిక్‌డే, మార్చి 29 గుడ్‌ఫ్రైడే, ఏప్రిల్ 10 రంజాన్, మే1 మేడే, జూన్ 17 బక్రీద్, ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం, 16 సాత్‌పూర్య, సెప్టెంబర్16 మీలాద్ ఉన్ నబీ, అక్టోబర్ 2 గాంధీ జయంతి, 11న ఆయుధపూజ, అక్టోబర్ 31 దీపావళి, నవంబర్ 1 పుదుచ్చేరి లిబరేషన్‌డే, డిసెంబర్ 25 క్రిస్మస్ సెలవు ప్రకటించింది.

13న దీపావళి సెలవు

యానాం: దీపావళి పర్వదినం సందర్భంగా ఈ నెల 13న సోమవారం పుదుచ్చేరి వ్యాప్తంగా సెలవు ప్రకటిస్తున్నట్టు సీఎం రంగసామి పేర్కొన్నారు. ఈ మేరకు అసెంబ్లీ సెక్రటరియేట్‌లో అధికారులతో సమావేశం నిర్వహించారు.